RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి202 పేజీలు 04 గురువారం08జనవరి2026

## నిర్మాతలకు హైకోర్టులో ఊరట



మన సాక్షి గొంతుక డెస్క్ ఈసారి సంక్రాంతి పండక్కి భారీగానే లు విడుదలవుతున్నాయి. అయితే రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతి ఇప్పించాలంటూ ఈ రెండు ల నిర్మాతలు వేరు వేరుగా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గతంలో టికెట్ ధరలపై సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ రెండు ల నిర్మాతలు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరుతూ వేర్వేరుగా పిటిషన్ వేశారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల కోసం హోంశాఖ కార్యదర్శికి దర్శఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. అయితే దీనిపై బుధవారం విచారణ జరిగింది.విచారణలో గతంలో ఇచ్చిన తీర్పును ఆ చిత్రాల వరకే పరిమితం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది న్యాయస్థానం. దీంతో ఈ రెండు లకు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం లభించింది. కానీ హోంసెక్రటరీకి ఎలాంటి డైరెక్షన్ ఇవ్వలేమని తేల్చింది హైకోర్టు. ఇప్పుడు హోంశాఖ అనుమతి ఇస్తుందా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. ఇదివరకే టికెట్ రేట్ల పెంపు కోసం తమ దగ్గరకి రావొద్దన్న మంత్రి కోమటిరెడ్డి.. ఇప్పుడు సంక్రాంతి లపై ఫైనల్‌గా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఆసక్తి నెలకొంది.



## అనుమతులున్నా అడ్డుకుంటారా?

మన సాక్షి గొంతుక డెస్క్ మధ్యప్రదేశ్ వాసుల సమస్యపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అధికార యంత్రాంగం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రాష్ట్రాలు, ప్రాంతాలు వేరువేరైనా మనమంతా భారతీయులమనిఏ రాష్ట్రం వారు ఏ రాష్ట్రంలో అయినా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అలాగే ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఎక్కడైనా పనులు చేసుకోవచ్చని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## బడ్జెట్ 2026కు పార్లమెంట్ సిద్ధం



మన సాక్షి గొంతుక డెస్క్ ఆర్థిక వ్యవస్థ గమనాన్ని నిర్ణయించే బడ్జెట్ 2026 కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను సమర్పించేందుకు అసాధారణమైన షెడ్యూల్‌ను ఖరారు చేసింది.గతంలో ఉన్న ఊహాగానాలకు తెరదించుతూ, ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

## త్వరలోనే మరో విడత ఇందిరమ్మ ఇండ్లు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో గూడు లేని ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తేల్చి చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని.. ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ నెలలో మరో విడత ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను నిర్వీర్యం చేసిందని.. తాము అధికారంలోకి రాగానే లబ్ధిదారులకు ప్రతి సోమవారం క్రమం తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్నామని మంత్రి వెల్లడించారు.



## 6.5 కోట్ల ఓటర్ల పేర్లు తొలగింపు

మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)2 ప్రభావం భారీగా పడింది. ఈ ఎస్ఐఆర్2 ప్రక్రియ నిర్వహించిన తొమ్మిది రాష్ట్రాలు , మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో 6.5 కోట్ల మంది పేర్లను తొలగించారుఅక్టోబర్ 27న ప్రారంభమైన సర్ రెండో దశకు ముందు.. 12 రాష్ట్రాలు ,యూటీల లో 50.90 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ప్రత్యేక ముసాయిదా జాబితాలు ప్రచురించాక ఓటర్ల సంఖ్య 44.40 కోట్లకు తగ్గింది. సర్ ప్రక్రియ అమలులో ఉన్న రాష్ట్రాలు, యూటీలలో గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో గణన ఫారమ్ల సేకరణ చాలా తక్కువగా ఉన్నదని అధికారులు వెల్లడించారు.





## ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి

మన సాక్షి గొంతుక డెస్క్ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 13 నుంచి 17 వరకు కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటకంపై అధికారులతో మంత్రి సమీక్షించి వివరాలు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లయర్స్, మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ప్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు

## విజయ మిల్క్ ప్రొడక్ట్స్ ను ప్రారంభించిన మధిర
# ఏఎంసీ చైర్మన్ బండారు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మార్కెట్ యార్డు దగ్గరలో నూతనంగా నిర్మించిన కేజేఆర్ కాంప్లెక్స్ నందు విజయ మిల్క్ ప్రొడక్ట్స్ నూతన షాపును ప్రారంభించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,ప్రముఖ వ్యాపార వేత్త కోణా జనార్దన్ రావు,మధిర మిర్చి ట్రేడర్స్ అధ్యక్షులు టి విజయ భాస్కర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రగుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర నాయకుడు కాంతారావుని కలిసిన
# మహిళా మోర్చా నాయకులు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 7 హైదరాబాద్ కూకట్ పల్లి లోని బిజెపి రాష్ట్ర నాయకులు సీనియర్ నేత కూకట్ పల్లి ఇంచార్జ్ కాంతారావు ని బాలానగర్ డివిజన్ మహిళా మోర్చా నాయకురాలు కేంసారం రూప ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రూపా మాట్లాడుతూ పార్టీ బలోపేతం దిశగా బాలానగర్ కూకట్ పల్లి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న ప్రతి ఒక్క కార్యకర్తలను సముచిత గౌరవం కల్పించి ముందుకు పోతున్నామని ఆమె అన్నారు. పార్టీలో ఎటువంటి కలహాలకు తావు లేకుండా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికార దిశగా ప్రతి కార్యకర్త మహిళా నాయకులు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ మహిళా మోర్చా నాయకులు కేంసారం రూప సురేందర్ రెడ్డి శంకర్ రెడ్డి శ్రీశైలం రమేష్ శ్రీనివాస్ రెడ్డి అనిష్ తదితరులు పాల్గొన్నారు.




## సిఐ ని సన్మానించిన కల్వకుల్
# సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని.. కల్వకోలు గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా బక్కని లక్ష్మమ్మ మరియు బక్కని రవి మాదిగ మహేశ్వరం పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేశ్వర్లు నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు శాలువతో ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా గ్రామంలో తలెత్తే సమస్యలను కేసుల వరకు తీసుకెళ్లకుండా పరస్పర అవగాహనతో శాంతియుతంగా పరిష్కరించుకునే విధంగా పోలీస్ శాఖ సహకారం అందించాలని సిఐని విజ్ఞప్తి చేశారు గ్రామ శాంతి ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాసాని శ్రీనివాస్ గౌడ్, ఎర్ర భాను ప్రసాద్, మాజీ వార్డు సభ్యులు ఆరడి రమేష్ యాదవ్, గుర్రంపల్లి మల్లేష్ యాదవ్, కంటెస్టెంట్ వార్డు సభ్యులు ఒక్కని రాజు, కొండని కుమార్ పెంజర్ల భాస్కర్, పాల్గొన్నారు అలాగే యూత్ సభ్యులు బడుసు ప్రవీణ్, పెంజర్ల రాజ్ కుమార్, అరవింద్ బక్కని అశోక్ మహేష్ కొండని బన్నీ,గట్టుపల్లి సింహాద్రి, బండి రాఘవేంద్ర, శీను, భరత్ గౌడ్, ఎర్ర నవీన్, ఆశపల్లి సాకేత్, లోకేష్, బక్కని రవీందర్, బడుసు నాగరాజు, తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.బచ్చన్నపేట సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు మన్నే లక్ష్మి కల్పన అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజా సమస్యలపై చర్చించకుండా ఒకరిపై ఒకరు బూతులు తిట్టుకుంటూ అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ అనే హోదా మర్చిపోయి రాష్ట్ర అభివృద్ధి కోసం అధికార పార్టీ మరియు ప్రతిపక్ష పార్టీలు పని చేయాల్సింది పోయి సమయం వృధా చేస్తున్నారని అన్నారు, రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడంలేదని అన్నారు, అదేవిధంగా ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు అన్ని రకాల పెన్షన్స్, నిరుద్యోగ సమస్య, రిటైర్ ఉద్యోగుల సమస్యలు, ప్రాజెక్టులు తదితర సమస్యలపై అధికార పార్టీ దృష్టి పెట్టాలని, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ గౌరవంగా ప్రతిపక్ష పాత్ర పోషించాలని, లేనిపక్షంలో రెండు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విద్వేషాలను రెచ్చగొడుతూ, స్వేచ్ఛను హరిస్తూ, పాలన కొనసాగిస్తుందని అన్నారు, ప్రజా సమస్యలను అమలుపరిచే విధంగా చర్చలు ఉండాలని అన్నారు, వెనిజులా అధ్యక్షుడు పై అమెరికా దాడిని ప్రజాతంత్ర వాదులు ఖండించాలని కోరారు, ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నలా పురం ఎల్లయ్య, బైరగోని బలరాములు, బండ కింది బాల నారాయణ, పర్వతం నర్సింలు, తాడెం రాములు అన్నబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో



**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ మరియు మనాలి ఠాగూర్ చేతుల మీదుగా నూతన గారిసంవత్సరం సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకి నూతన సంవత్సర క్యాలెండర్ మరియు ,ఆర్ ఎం సి గత పాలకవర్గంలో కందుల సతీష్ స్వరూప కార్పొరేటర్ గా ఉన్న సమయంలో కార్పొరేటర్ గా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులు మరియు పాంప్లెంట్ నూతన క్యాలెండర్ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి పనులతో ఈరోజు నూతన సంవత్సర మరియు సంక్రాంతి ఉగాది శుభాకాంక్షలు తో క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ ప్రాంత ప్రజలకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,కొక్కిరాల శ్రీనివాసరావు సర్పంచ్ అంజిబాబు మాజీ సర్పంచ్ చిటబోయిన రాజకుమార్,యాదవ్ , రమేష్ రెడ్డి, కన్నూరి శంకర్ దబ్బెట మల్లేష్ మహమ్మద్ గౌస్,ఇరుకుల సంతోష్, బడుగు శీను,బండి సాయి

## శ్రీ చైతన్య హైస్కూల్ సంక్రాతి ముగ్గుల
# పోటీలకార్యక్రమం




**గోదావరిఖని .పట్టణం. మన.సాక్షి. గొంతుక** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖని పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్లో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన ఆకర్షణీయమైన ముగ్గులను తిలకించి వారి ప్రతిభను అభినందించారు.అనంతరం విద్యార్థులకు సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలియజేస్తూచదువుతో పాటు కళలపై కూడా ఆసక్తి పెంచుకోవాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 10వ తరగతి సాయంత్రం స్టడీ విద్యార్థులకు ఆటోల సౌకర్యం

,రామగుండం పట్టణం. .మనసాక్షి గొంతుక . పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని టీటీఎస్ అంతర్గం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు నైట్ స్టడీ అవర్స్ ఉండడం వల్ల పిల్లలు దూర ప్రయాణం ఇబ్బంది కలగడం వలన ఆ పిల్లలకు ఇబ్బంది కలగకుండా డాక్టర్ అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దూరం ప్రయాణం గ్రామ లు బ్రాహ్మణ పల్లి, ముర్ ముర్ చుట్టూ ప్రక్కల గ్రామాల విద్యార్థుల ప్రయాణ సౌకర్యం కోసం వారి సొంత గృహాలకు వెళ్లడానికి అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ వారు. వారి ట్రస్టు తరుపున ఆటోలను పెట్టి విద్యార్థులను వారి సొంత గృహాలకు వెళ్లే విధంగా సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో గ్రామఅభివృద్ధి
# దిశగా వినోద్ రాథోడ్



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 07:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా.. గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ... పడమటి తండా గ్రామ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని వినోద్ రాథోడ్ అన్నారు ఈ సందర్భంగా వినోద్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు స్వయంగా దగ్గరుండి పరిశీలిస్తూ.. సొంత డబ్బులతో.. డ్రైనేజీలు ఎన్నో రోజుల నుంచి నిండిపోయినటువంటి డ్రైనేజీలను సొంత డబ్బులతో గ్రామంలో ఉన్న డ్రైనేజీలన్నీ క్లీన్ చేయడం జరిగిందని తెలియజేస్తూ గ్రామ ప్రజలు నాపై నమ్మకం తో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు గ్రామంలో ముఖ్యంగా డ్రైనేజ్ వాటర్ లైట్లు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని అన్నారు గ్రామ ప్రజలకు ప్రధాన సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని తెలియజేశారు గ్రామంలో చెత్తాచెదారం లేకుండా క్లీన్ అండ్ గ్రీన్ గా చేస్తానని తెలియజేశారు గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే నిరంతరం కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ తెలియజేశారు




# యువత క్రీడల్లో రాణించాలి.

**మన సాక్షి గొంతుక ప్రతినిది బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట** మండలంలోని పోచన్నపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి ,హాజరై టోర్నమెంట్ కు సంబంధించిన క్రీడాకారులకు క్రికెట్ జెర్సీ లను అందించి అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు ,అంతరం వారు మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు. యువతతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎవరు కూడా అధైర్య పడవద్దు

**గోదావరిఖని పట్టణం. .మనసాక్షి గొంతుక .**గోదావరిఖని ,కార్పొరేషన్ ఏరియా స్థానిక గాంధీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళ బిగ్ బాస్ స్వశక్తి సహకార సంఘాల మహిళలతో సమావేశమైన రామగుండం ఎమ్మెల్యేఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూమహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. స్వశక్తి సహకార సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆత్మవిశ్వాసంతో నిలబడుతున్నారని అభినందించారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల సాధికారతే తన ప్రధాన లక్ష్యమని, ఎల్లప్పుడూ స్వశక్తి సంఘాల వెంట ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో స్వశక్తి సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18న జరిగే శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**ఈ నెల 18న జరిగే శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని గోవిందాపురం(ఎల్)లో ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ సన్నాహాక సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు,త్యాగాలు, విజయాలు సాధించిందని అన్నారు దున్నేవాడికే భూమి, భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం మట్టి మనుషులు నడిపిన మహత్తర పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. నిజాం నిరంకుశ పాలనలో కాసిం రజ్వీ,రజాకారులు, దేశముఖు,జమీందారులు, భూస్వాములు జరిపిన అమానుష కాండలో 4500 కమ్యూనిస్టులు నెలకొరిగారన్నారు.సిపిఐ పోరాట మటిమతో రజాకారుల పాలన నుంచి 3000 గ్రామాలకు విముక్తి కలిగిందని,10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేశారని గుర్తుచేశారు. అటువంటి పోరాటాలు నిర్వహించిన గ్రామాలలో గోవిందాపురం(ఎల్)కు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. సంపూర్ణ స్వాతంత్రం తీర్మానం ప్రవేశ పెట్టిన మొదటి రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషిందన్నారు.ప్రభుత్వాలు కార్మిక,కర్షక,ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేద ప్రజల పక్షాన నిలిచేది సిపిఐ అన్నారు.జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో జరిగే భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ ముగింపు ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా,ఆయా దేశాల,రాష్ట్రాల కార్యదర్శులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు,మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్,యర్రగాని వెంకటేశ్వరరావు,ఏఐవైఎఫ్ యూత్ నాయకులు జక్కుల నిఖిల్ తదితరులున్నారు.

# పద్మశాలి మండల క్యాలెండర్ ఆవిష్కరణ



**మన సాక్షి గొంతుక/ధూళిమిట్ట మండలం** సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండల పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమలో జిల్లా పద్మశాలి సభ్యులు రచ్చ గణేష్ ధూళిమిట్ట మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు స్వర్గం లక్ష్మయ్య పద్మశాలి మండల నాయకులు చంద్రమౌళి,రచ్చ నర్సయ్య ,రచ్చ మల్లేశం , రచ్చ కాళీదాస్,రచ్చ శ్రీకాంత్,దశరథం,కనకయ్య,శ్రీను,అభదాస్,ఓం కార్, కమలాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమ్మక్కసారలమ్మ గద్దెల పునఃప్రారంభ కార్యక్రమం



**గోదావరిఖని పట్టణం .మనసాక్షి గొంతుక. గోదావరిఖని** ,కార్పొరేషన్ ఏరియా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులతో కలిసి హాజరై, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో, దాదాపుగా 7 కోట్ల రూపాయల వ్యయంతో, సింగరేణి, ఎన్టీపీసీ, మున్సిపల్ శాఖల సమన్వయంతో నూతనంగా సమ్మక్కసారలమ్మ గద్దెలను ప్రతిష్టాత్మకంగా నిర్మించి, గద్దెల ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా, భక్తులను ఆకట్టుకునే విధంగా అత్యంత సుందరంగా అభివృద్ధి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,స్థానిక భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ తరాలకు శాశ్వత ఆధ్యాత్మిక వారసత్వంగా నిలిచేలా ఈ గద్దెల పునఃనిర్మాణ పనులు చేపట్టామని, రాబోయే సమ్మక్కసారలమ్మ జాతరను లక్షలాది భక్తులు హాజరయ్యేలా సమగ్ర ఏర్పాట్లతో, అద్భుతంగా నిర్వహించనున్నామని తెలిపారు.జాతర సందర్భంగా ఏర్పడే ఆకస్మిక జనసంచారం, భక్తుల భద్రత, తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులతో సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రముఖులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ఘనత చేకూర్చారు.

# మాజీ మంత్రి హరీష్ రావు పై ధ్వజమెత్తిన టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 7** నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్‌లో నియోజకవర్గానికి చెందిన 174 మంది లబ్ధిదారులకు ₹70,13,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు నేడు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు రేషన్ కార్డులకు నోచుకోని రాష్ట్ర ప్రజలు నేడు రేషన్ కార్డులు సన్న బియ్యం పేదలకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పాలిట వరంగా ఉందన్నారు ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పేదల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వేగంగా సహాయం అందజేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం సీఎంఆర్ఎఫ్ నిధులను భారీగా పెంచి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి వైద్య సహాయం అందించడం హర్షణీయమని అన్నారు.పేదవాడి ఆరోగ్యం దెబ్బతినకుండా ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని, ప్రజా ప్రభుత్వ సంక్షేమ విధానాలు ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చేలా అమలవుతున్నాయని పేర్కొన్నారు గత ప్రభుత్వంలో ధరణి పేరుతో భూదందాలకు స్వీకారం చుట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులదే మిగులు బడ్జెట్లో ఉన్న రాష్ట్రాన్ని దిగులు రాష్ట్రంగా పెద్ద పెద్ద ప్రాజెక్టుల పేరుతో సొమ్ము చేసుకున్న కల్వకుంట కుటుంబం అధికారం లేకపోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్న టిఆర్ఎస్ ఆర్ఎస్ అగ్రనేతలు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుర్రాల మల్లేష్ శివంపేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా కృష్ణ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అయినాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా** కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామాన్ని అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ తెలిపారు. కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో సమస్యల పరిష్కారానికి ప్రతి గల్లి గల్లి తిరుగుతూ ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ఇంటి చుట్టుపక్కల చెత్తచెదారం లేకుండా చూసుకోవాలని పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని విధిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచుకోవాలని వచ్చేది ఎండాకాలం కాబట్టి నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటి సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని డ్రైనేజ్ సిసి రోడ్లు వీధిలైట్లు మంజూరు చేపిస్తానని తెలుపుతూ పాఠశాలలో మౌలిక వసతుల గురించి అడిగి మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని ప్రభుత్వ బడులను బలోపేతం చేసే విధంగా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మన గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ బాల్ నర్సయ్య,ఉప సర్పంచ్ మల్లం శ్రీనివాస్,వార్డు సభ్యులు వేముల అంజయ్య, గనెబోయిన మౌనిక శివ,మల్లం మానస స్వామి, పిన్నింటి రేఖ రత్నం, దొమ్మాట అజిత్ రెడ్డి, మొగుల ప్రశాంత్, లంబ సంధ్య శ్రీకాంత్, దండు శ్రీనివాస్, దండు రవీందర్, కొమ్ము కవిత రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
గురువారం08జనవరి2026

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్పీ అశోక్ కుమార్





**మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో రాయికల్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు పోలీస్ కళాజాత బృందాల ప్రదర్శన మరియు డిజిటల్ బోర్ట్ లో పోలీస్ శాఖ వారి మినీ చిత్రం ప్రదర్శించారుముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బలిష్టమైన మంచి ఆలోచన విధానంతో ఉండాలని బలహీనమైన ఆలోచన ఉంటే చెడు అలవాట్ల పట్ల ఆకర్షితులవుతారని కష్టపడి చదివిన చదువుతోపాటు మీ తల్లిదండ్రుల కష్టం వృధా అవుతుందని డ్రగ్స్ గంజాయి కీ బానిసైతే వారికి దేని మీద ఆసక్తి కలగదని సంగీతం కల జానపదం మరియు క్రీడలు చదువు లాంటివి దేనిపైన ఆసక్తి లేక జీవితాలు పాడైపోతాయని విద్యార్థులకు ముఖ్యంగా ఇలాంటి చెడు అలవాట్ల పట్ల అవగాహన కల్పించడం ఎందుకంటే ఇలాంటి గంజాయి అమ్మేవారు విద్యార్థులనే టార్గెట్ చేసి విక్రయిస్తారు అని కాబట్టి ఎవరైనా డ్రగ్స్ ఇస్తా అని అంటే ప్రతి విద్యార్థి నో అని చెప్పాలి అన్నారు మంచి మిత్రులతో స్నేహం చేయాలి ఒక్కరు డ్రగ్స్ కు బానిసై మా దగ్గరికి వస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి రిహాలిపిటేషన్ సెంటర్ కి పంపించడం జరిగింది. అలాంటి స్థితి రాకుండా ప్రతి ఒక్క విద్యార్థి జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి తీసుకుంటే అట్టి వాటిలో ద్వార వ్యక్తిలో టోకెమిన్ అనే పదార్థం ఎక్కువగా రిలీజ్ అవుతుంది విద్యార్థులకు మిగతా ఏ పని చేసిన అంతగా ఆ పదార్థం రిలీజ్ కాదు కేవలం డ్రగ్స్ మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన అత్యధికంగా టోకెమిన్ రిలీజ్ అయి అదే ద్యాసలో లోకి తీసుకెళ్తుంది అది అలవాటుగా మారితే వేరే ఇతర ద్యాస పనుల పట్ల స్పృహ ఉండదు అని అట్టి అలవాటు జీవితాన్ని నాశనం చేస్తుంది అని ముఖ్యంగా ఫ్రెండ్స్ తో రూమ్ లో ఉన్నప్పుడు బయటకు వెళ్ళినప్పుడు కొంచమే కదా తీసుకో అంటే అసలే డ్రగ్స్ తీసుకోకూడదు దానివల్ల జీవితమే నాశనం అవుతుందని విద్యార్థులు చెడు అలవాట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా సహ విద్యార్థులు ఇతరులు చెడు అలవాట్లు అలవాటు చేసుకోమని మరియు డ్రగ్స్ గంజాయి లాంటి వాటిని తీసుకోమని అడిగిన బలవంత పెట్టిన వాటిపట్ల దూరంగా ఉండి సరైన సమయంలో ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు లేదా పోలీస్ శాఖకు తెలియజేయాలని సూచించారు సత్వరమే జీవితం లో మంచి ఆశయాన్ని పెట్టుకొని నిర్ణీత వయసులోనే లైఫ్ సెటిల్ చేసుకునే లక్ష్యంతో ప్రతి ఒక్క విద్యార్థి ముందుకు సాగాలని ఆమె సూచించారు రాయికల్ జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు పాఠశాల స్థాయి విద్యార్థులు కూడ అలవాటు పడుతున్నారని పట్టణంలో శివారు ప్రాంతాలలో గంజా మరియు డ్రగ్స్ తెచ్చుకొని వాటిని విరివిగా సేవిస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని తల్లితండ్రులు దృష్టి పెట్టాలని అన్నారు ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ మాట్లాడుతూ చెడు అలవాట్ల పట్ల విద్యార్థుల దూరంగా ఉండాలని అన్నారుమరియు కోశాధికారి మచ్చ శేఖర్ ఖాళీ డబ్బా లాంటి జీవితం లో అందులో నీరు పోస్తే కొద్దిగా విలువ పెరుగుతుంది అదే పాలు పోస్తే ఇంకొంచెం విలువ పెరుగుతుంది అదే బంగారం వేస్తే అత్యధిక విలువ పెరుగుతుంది ప్రతి విద్యార్థి బంగారు భవిష్యత్తు నిర్మించుకోవడం కష్టపడి చదువుకోవాలని చెడు అలవాట్ల పట్ల దూరంగా ఉండాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ నాగార్జున, ఏం పి ఓ సుష్మ, మండల విద్యాధికారి రాఘవులు వివిధ హోదాల్లో ఉన్న పోలీస్ అధికారులు పాల్గొన్నారు తదనంతరం శాలువాతో పోలీస్ అధికారులకు మరియు మండల అధికారులకు జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి రెడ్డి చింతకుంట సాయికుమార్ సంయుక్త కార్యదర్శి గంగాధర్ సురేష్ ట్రూత్ కమిటీ సభ్యులు నాగమల్ల శ్రీకర్ గుర్రాల వేణు సింగిడి శంకరయ్య కల్చరల్ కార్యదర్శి ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డికార్యవర్గ సభ్యులు సింగని శ్యాంసుందర్, వాసం లింబద్రి, అనుపురం లింబాద్రిగౌడ్, ఇమ్మడి విజయ్, కళ్లెం శ్రీనివాస్, తీగుళ్ల గోపి, సయ్యద్ రసూల్ బొమ్మకంటి అనిల్ ఏనుగంటి రాజు, దుగ్యాల రమాపతి రావు, మాణిక్యం గంగాధర్, తుంగూరి లక్మణ్ ,కృష్ణా రెడ్డి, భీమరాజు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 07, (మనసాక్షి గొంతుక):**స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మారబోయిన గట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి చెవుల ఝాన్సీరాకేష్ బుధవారం గట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం యాభై కిలోల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సాటి మనిషికి సహాయం చేయడంలోని ఆనందం మరెందులోను దొరకదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముక్కెర మహేందర్, మారబోయిన దశరథ, గోవిందు అశోక్, పలపాటి రాజిరెడ్డి, పులిగిల్ల రవీందర్, రంగు రమేష్, గోవిందు లింగసామి, గాదర్, రామచందర్, కొమురయ్య, యాకరాజు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవిపి తెలంగాణ లా ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ గా తోట హృతిక్ సాయి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు హైదరాబాద్ లోని శంషాబాద్ జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్ర మహాసభలలో జనగామ జిల్లా నుండి ఏబీవీపీ రాష్ట్ర లా (విద్యార్థుల) ఫోరం కో కన్వీనర్ గా తోట హృతిక్ సాయి ని నియమిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు హెచ్సియూ ప్రొఫెసర్ డా" రావుల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డా" రావుల కృష్ణ మాట్లాడుతూ తోట హృతిక్ సాయి వినాయక లా కళాశాలలో ఎల్.ఎల్.బి ద్వితీయ సంవత్సరం చదువుతున్నన్నారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉంటూ అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరియు ఏబీవీపీ సైతాంతిక నిర్మాణంలో క్రియాశీలకంగా పని చేసినారన్నారు. కావున రాబోయే రోజుల్లో న్యాయ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవిపి ని మరింత బలోపేతంకి కృషి చేస్తారని ఆశిస్తూ వారిని రాష్ట్ర లా ఫోరం కో కన్వీనర్ గా తీసుకున్నామని అన్నారు. అనంతరం నూతనంగా రాష్ట్ర లా ఫోరం కో కన్వీనర్ గా ఎన్నికైన తోట హృతిక్ సాయి కి రాష్ట్ర అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లా ఫోరం కో కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణన్న కు, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు కి మరియు వరంగల్ విభాగ్ సంఘటన కార్యదర్శి పృద్వి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# ఉమ్మడి అర్చక ఉద్యోగ జేఏసీ

## సదస్సు ను విజయ వంతం చెయ్యండి..

చలో కొమురవెల్లి కి కదిలి రండి ఉ ఉమ్మడి మెదక్ అర్చక ఉద్యోగ జేఏసీ






**మన సాక్ష గొంతుక, కొమురవెల్లి:** ఉమ్మడి మెదక్ జిల్లా అర్చక ఉద్యోగ జేఏసీ గురువారం జరిగే సమావేశాన్ని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణ మండపంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంను విజయ వంతం చెయ్యాలని ఈ సమావేశానికి విశిష్ట అతిధి గా తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మెన్ గంగు ఉపేంద్ర శర్మ, ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ, తదితర రాష్ట్ర నాయకులు సమావేశానికి హాజరు అవుతున్నారు కావున ఉమ్మడి మెదక్ జిల్లా అర్చక ఉద్యోగ తాత్కాలిక దినసరి ఔట్ సోర్స్ అర్చక ఉద్యోగ సోదరులు అందరూ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని దీర్ఘకాలిక అర్చక ఉద్యోగ సమస్యల పరిష్కారానికి చర్చించుకుందాం కాబట్టు విధిగా ప్రతి దేవాలయం నుండి అర్చక ఉద్యోగ సోదరులు పాల్గొనాలని ఉమ్మడి మెదక్ జిల్లా అర్చక ఉద్యోగ జేఏసీ నేతలు దిలీప్ జోషి కృష్ణమాచారి శ్రీనివాస్ సోమన్న శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వీర శైవ అర్చక సంఘం అధ్యక్షులు గుంటి జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి మహాదేవుని మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లాలోని అర్చక ఉద్యోగులందరూ పాల్గొనాలని కోరారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డిలి

-మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి

-మంచాల మండలంలో 19 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మన సాక్ష గొంతుక ప్రతినిధి మంచాల:సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండలానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన రూ. 6 లక్షల 60వేల రూపాయలు విలువైన 19 చెక్కులను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షమ పథకాలు తెచ్చి పేద ప్రజల అభివృద్ధికి పాటు పడుతుందని అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిఅభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ లాలగారి శ్రీకాంత్, ఆరుట్ల వార్డు సభ్యులు అనంగల్ల జగన్నాదం, ఎండి ఇమ్రాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ ,కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కోరే బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, గుడిమల్ల చంద్రయ్య, వెదిరే రమణారెడ్డి, మార సురేష్, అంతటి రాజు గౌడ్, మానిపాటి వెంకటేష్, ఎన్నిదుల సురేష్, సుంకరి ప్రవీణ్, వస్పరి కుమార్, తలారి కృష్ణ, చెనమోని శంకర్, పొలామోని అనిల్, రాజు, నూకం బాలరాజు, నూకం మల్లేష్, పంబాల శివకుమార్, పాండాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, రావుల నాగరాజు ,దాసరమోని అశోక్, సపావత్ గణేష్, ఆడెపు మధు, ఎండి అశ్రఫ్, గొరిగే కృష్ణ, ఇంద్రోజు, సుకేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# జగన్నాథ్ పూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన సదస్సు

**మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామంలో అటవీ శాఖ అధికారులు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. అడవులు అగ్ని భారీ నా పడకుండా పరిరక్షించాలి పర్యావరణ రక్షణలో భాగస్వాములు కావాలి అని పిలునిచ్చారు అడవిలో అగ్ని భారిన పడితే టోల్ ఫ్రీ నం. 8004255364కు కాల్ చేసి అగ్ని ప్రమాదం నుండి కాపాడండి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరాచ శంకర్ డిప్యూటీ రేంజర్ పద్మ, , ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఇలియాజ్, గ్రామ పంచాయితీ సెక్రటరీ గుర్రాల మౌనిక, వ్యవసాయ అధికారి నరేష్ బేస్ క్యాంపు శివ రాజం కారోబార్ రమ్య, మాజీ సర్పంచ్ ఆత్రం భగవంత్ రావ్, గ్రామ పటేల్ సుధాకర్,గ్రామ యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రావులపల్లికలాన్ గ్రామ

## ఆరవ వార్డు సభ్యుడు తలారి కృష్ణ అనారోగ్యంతో మృతి




మన సాక్ష గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని రావులపల్లికలాన్ గ్రామానికి చెందిన ఆరవ వార్డు సభ్యుడు తలారి కృష్ణ (46) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. వార్డు సభ్యుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి వెళ్లి ఆయన మృదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

## కుంగిన రోడ్డులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న

# ఆర్ అండ్ బి అధికారులు

### డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలనతక్షణం మరమత్తులు చేపట్టాలని డిమాండ్



మన సాక్ష గొంతుక, కొమురవెల్లి: జనగామ నుండి దుద్దేడ క్రాస్ రోడ్డు 365దీ హైవే మార్గమధ్యలో గల కల్వర్ట్ ఉన్న దగ్గర రోడ్లు పూర్తిగా కృంగి పోయి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయని వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని డివైఎఫ్ఐ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున కల్వర్ట్ వద్ద కుంగిన రోడ్డు ను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ వాహనదారులకు కల్వర్ట్ దగ్గర కుంగి ఉన్న రోడ్డు కనిపించకపోవడం వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అనేక ప్రమాదాలకు నిలయం గా మారిందని రాత్రి వేళల్లో గుంతలు ఏర్పడి వాహనదారులకు అనేక ప్రమాదాలు జరిగినాయని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని యెడల రోడ్డు పై ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తడూరి ప్రవీణ్, జిల్లా నాయకులు గుండె పవన్, కళ్యాణ్, భాను, పాల్గొన్నారు .



## 43 డివిజన్ లో కల్వర్టు బ్రిడ్జి ర్యాంప్ పనులు చేపట్టిన తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్.

గోదావరిఖని పట్టణం. .మనసాక్ష గొంతుక .గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మున్సిపల్ అధికారులకు డివిజన్ ప్రజల పక్షన కృతజ్ఞతలు తెలియజేశారు.బుధవారం జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధిలో స్థానిక 43 డివిజన్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కల్వర్టు బ్రిడ్జి ర్యాంప్ పనుల కార్యక్రమం చేపట్టడం జరిగింది...ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ:- డివిజన్ ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఉండడం కోసం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మున్సిపల్ అధికారుల సహాయ సహకారాలతో డివిజన్ ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతమని సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు

# గజ్జల శశికుమార్ స్మారకర్థం క్రిట్ టోర్నమెంట్




మన సాక్ష గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ : రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన గజ్జల శశి కుమార్ స్మారకార్థం ఈనెల 04 - 01 2026 నుండి ప్రారంభమవుతుందని వారి మిత్ర బృందం తెలియజేశారు ఈ యొక్క టోర్నమెంట్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు సంబంధించిన వారినందరినీ ఆహ్వానిస్తున్నట్టు వారు పేర్కొన్నారు ఈ యొక్క టోర్నమెంట్లో పాల్గొనేవారు తేదీ 09-01- 2026 వరకు నమోదు చేసుకోవాలని వారు కోరారు 11 - 01- 2026 నాడు టోర్నమెంట్ స్టార్ట్ అవుతుందని వారు తెలిపారు మొదటి బహుమతిగా 50,000 రూపాయలు రెండవ బహుమతిగా 25000 రూపాయలుగా నిర్ణయించారు ఈ యొక్క టోర్నమెంట్లో పాల్గొనేవారు 1000 రూపాయలు రుసుము ముందుగా చెల్లించాలని వారు అన్నారు ఈ యొక్క మ్యాచ్లో పాల్గొనేవారు ఏ మండలానికి సంబంధించిన వారు ఆ మండలానికి ఆడాలని వారు సూచించారు



## మున్సిపల్ ఎన్నికలలో భాజపా అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి:రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్

శంకర్‌పల్లి: జనవరి 07: (మన సాక్ష): మున్సిపల్ ఎన్నికలలో భాజపా అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే_ఎస్ రత్నం అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ కేంద్రంలోని డిఎంఆర్ గార్డెన్ లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులు సత్తాచాటాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు గౌడ్, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్, నాయకులు కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, సురేష్, వీరేందర్, మధు మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజ్ కుమార్, లోకేష్, రాజేష్ గౌడ్, సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# గ్రామం సమస్యల కోసం నడుం బిగించిన సర్పంచ్

చేగుంట మన సాక్ష గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 7 మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట పట్టణ కేంద్రం లోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫిక్, వార్డ్ మెంబర్ లు గ్రామ సమస్యలు చెప్పిన వెంటనే స్పందించి, సమస్యలను తెలుసుకొని సానుకూలంగా స్పందిస్తున్నారు. అందులో భాగంగానే చేగుంట నుండి మెదక్ వెళ్లే రోడ్ మార్గం లో రోడ్ కి ఒక ప్రక్కన వర్షం ప్రవాహనికి గుంటలుగా ఏర్పడి దాని వలన వారంలో ఒకరు లేదా ఇద్దరు ప్రయాణికులు రోడ్ మీదికి వాహనాలను ఎక్కించే క్రమంలో జారి కింద పడుతున్నారని తెలుపగానే వెంటనే సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు స్పందించి ఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించినారు. ఘటన స్థలంలో మట్టి పోయడానికి,తాత్కాలిక పరిష్కారానికి సానుకూలంగా స్పందించినారు. అనంతరం చేగుంట లోని వ్యవసాయం మార్కెట్ కమిటీ బిల్డింగ్ పనులను పర్యవేక్షంచినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్, వార్డ్ మెంబర్లు కట్ట శివలక్ష్మ శ్రీనివాస్, మిట్టపల్లి ఎల్లేష్, కటికే రవి, ఆకుల సుఖేందర్ లు, గ్రామస్తులు రామానుజన్, సతీష్, సత్యం, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు కూరగాయలు తేనెటీగల పెంపకాన్ని అభివృద్ధి చేసుకోవాలి

### తెలంగాణ అగ్రికల్చర్ వెల్ఫేర్ కమిషనర్ కోదండ రెడ్డి

మన సాక్ష గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రం రైతు వేదికలో బుధవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వర్షాధార ప్రాంతం అభివృద్ధి కార్యక్రమం ద్వారా రైతులకు సబ్సిడీలో వెజిటేబుల్ ప్లాస్టిక్ బాక్స్, వర్మి బెడ్స్ , తేనెటీగ బాక్సులు తెలంగాణ అగ్రికల్చర్ అండ్ వెల్ఫేర్ కమిషనర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మొత్తం 169 రైతులకు యాచారం మండలం రైతు వేదికలో పంపిణీ కార్యక్రమం జరిగింది. మంచాల మండలంలోని వంద రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజి అగ్రికల్చర్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, హాజరై మాట్లాడుతూ రైతులు వరి పంటలే కాకుండా, కూరగాయలను పండించాలని, తేనెటీగల పెంపకాన్ని అభివృద్ధి చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ టు హార్టికల్చర్సు , శైలజ అసిస్టెంట్ ప్రొఫెసర్ ,జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, సురేష్, ఏ డి హెచ్, ఏవో, హెచ్ ఓ , హెచ్ ఈ ఓ, గడ్డం మల్లయ్య గూడెం, చౌదర్ పల్లి, మొండి గౌరెల్లి, యాచారం సర్పంచులు పాల్గొన్నారు. ఉద్యానవన శాఖ అధికారి నవీన ఇబ్రహీంపట్నం, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా ఫోరం ఉపాధ్యక్షలను సంధ్యా రామకృష్ణరావులను సన్మానించిన ఆవుల రాజిరెడ్డి

ప్రతి కార్యకర్త రాజన్నను ఆదర్శంగా తీసుకోవాలన్న మండల నేతలు

మద్దతు తెలిపిన సర్పంచులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పార్టీ కార్యకర్తలను కాపాడవలసిన బాధ్యత అందరి పైన ఉంది

పార్టీ సిద్ధాంతాలకు భావజాలానికి క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేయాలన్నారు.

వెల్దుర్తి మండల పార్టీ నాయకులకు జీవితాంతం రుణపడి ఉంటా

నాయకులకు కార్యకర్తలకు సమన్వయ సంబంధం ఏర్పరచుకోవాలి

పార్టీలో ప్రతి ఒక్కరు ఎంత ఎదిగిన ఒదిగి ఉండాల్సిందే

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ప్రజా నాయకుడు

సంక్షమ పథకాలు ప్రజలకు అందేలా అహర్నిశలు కృషి చేస్తా

మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్ష జనవరి 7. మెదక్ జిల్లా ఫోరం ఉపాధ్యక్షలను సంధ్యా రామకృష్ణ రావులను సన్మానించిన నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షలు కాంగ్రెస్ లో ఉన్న ప్రతి కార్యకర్త రాజన్నను ఆదర్శంగా తీసుకోవాలన్న మండల నేతలు పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి సూచనలు తీసుకోవాలన్నారు ఆత్మీయ సన్మాన సభలో నూతన సర్పంచులను సన్మానించిన ఆవుల రాజిరెడ్డి మండల ఫోరంకు మద్దతు తెలిపిన సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పార్టీ కార్యకర్తలను కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉంది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు భావజాలానికి క్రమశిక్షణతో నాయకులు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు జీవితాంతం రుణపడి ఉంటాను అన్నారు గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు నాయకులకు కార్యకర్తలకు సమన్వయ సంబంధాలు ఏర్పరచుకోవాలి పార్టీని బలోపితం చేయడానికి మన వంతు ప్రయత్నం చేయాలన్నారు ప్రజలతో మమేకమై సోదర భావంతో మెలిగి నాయకునిగా మెప్పు పొందాలన్నారు పార్టీలో ప్రతి కార్యకర్త ఎవరెస్ట్ ఎత్తు అంత ఎదిగిన ఒదిగి ఉండాల్సిన అవసరం మనందరి పైన ఉంది జిల్లా ప్రజలకు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చిన ప్రజా నాయకుడు సంక్షమ పథకాలు ప్రజలకు ఎల్లవేళలా అందేలా అహర్నిశలు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ స్వరూపా నరేందర్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ మహిళ ఉపాధ్యక్షురాలు ముక్తా బాయ్ నరసింహారెడ్డి గోప్య నాయక్ నూతన సర్పంచులు వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ఈ నెల 9వ. తేదీన అప్రెంటిషిప్ జాబ్ మేళా ఐ.టి.ఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్



మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్ష జనవరి 7 మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి. ఐ కళాశాలలో ఈ నెల 9వ. తెదిన అప్రెంటిషిప్ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ బుధవారం తెలిపారు ఈ మేళాలో మహేంద్ర అండ్ మహేంద్ర లిమిటెడ్ ఆటోమోటివ్ డివిజన్ ఇండస్ట్రియల్ అప్రెంటిషిప్ కు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఐ.టి.ఐ లో ఫిట్టర్, ఎలక్ట్రిషి యన్, డిజిల్ మెకానిక్. మోటర్ మెకానిక్, వెల్డర్ మొదలైన ట్రేడ్లలో పాసైన అభ్యర్థులు ఆసక్తిగల నిరుద్యోగులు ఉదయం 10 గంటలకు తమ ఓర్జినల్ సర్టిఫిట్లు, ఆధార్ ధ్రువపత్రాలతో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల కార్యాలయానికి హాజరు కావాలని సూచించారు.

## నేటి శుభోదయ2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



తిరుమలయపాలెం జనవరి 7 //మన సాక్ష గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై కూచిపూడి జగదీష్ నేటి శుభోదయ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులు, ఎస్సై కూచిపూడి జగదీష్, తిరుమలాయపాలెం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసలాది సత్యనారాయణ, గాదరి వెంకన్న నేటి శుభోదయ మండల రిపోర్టర్, కానిస్టేబుల్ రామ్మూర్తి, మద్దెల పల్లి మార్కెట్ డైరెక్టర్ జడల నగేష్, మందడి ఇజ్రాయిల్, గొర్రెపాటి రమేష్, గొర్రెపాటి వీరస్వామి, తిరుమలాయపాలెం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సభ్యులు, శ్రీశైలం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
గురువారం08జనవరి2026

## గ్రామాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం కలెక్టర్

# పంచాయితీ పన్నువసూలలో లక్ష్యలు సాధించాలి







మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్ష జనవరి 7 గ్రామాల్లో ఈనెల 8 నుంచి 11 వరకు పారిశుద్ధంపై స్పెషల్ డ్రైవ్ సర్పంచులకు– వార్డు సభ్యుల కు పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ పాలనపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహణ గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో కలెక్టర్ కీలక ఆదేశాలు.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్గ్రామాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్షంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు ,గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాభివృద్ధి లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.పారిశుద్ధంపై ఈ నెల 8 నుంచి 11 వరకు స్పెషల్ ట్రైన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన గ్రామపంచాయతీ సర్పంచులుగా వార్డు మెంబర్లుగా బాధ్యతలు చేపట్టిన వారికి గ్రామపంచాయతీ చట్టం, గ్రామాల అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పించే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.. గ్రామ పంచాయతీలు ప్రజల నుండి ఆస్తి పన్ను (ఇంటి పన్ను), లైసెన్స్ ఫీజు,బిల్డింగ్ పర్మిషన్ ఫీజు,తై బజార్ ఫీజు వంటివి వసూలు చేయడంలో లక్ష్యలను సాధించాలని సూచించారు. గ్రామపంచాయతీ యాక్టుపై నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు స్పష్టమైన అవగాహన పై పంచాయతీ కార్యదర్శులు గైడ్ చేయాలన్నారు. గ్రామాలలో బాల కార్మికులు , బాల్యవివాహాల, నిర్మూలన ద్యేయంగాపనిచేయాలన్నారుమూఢనమ్మకాలపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు, కుల దృవీకరణ పత్రాలు జారీ విషయంలో పారదర్శకత అవసరమని వివరించారు, వికలాంగులకు, విడోలకు పింఛన్ మంజూరు విషయంలో అర్హత గల లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు, చాలామంది వికలాంగులు సదరం సర్టిఫిట్ పొందే విషయంలో ఇబ్బందులకు గురి అవుతున్నారని వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పథకం వేగంగా జరిగే విధంగా చూడాలన్నారు. భర్తను కోల్పోయి విడోగా ఉన్న మహిళలకు భారత ప్రభుత్వం ద్వారా 20,000 ఆర్థిక సహాయం పొందే పథకానికి సంబంధించి నిధులు ఉన్నాయని దీనికి సంబంధించి విడోలకు సహాయం అందించాలన్నారు .గ్రామాలలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ చేపడతామని పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని తెలిపారు. గ్రామాలు పచ్చదనంతో కలకలాడాలంటే మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. గ్రామాలు పారిశుద్ధ్యం పచ్చదనంతో కళకళలాడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీఅధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ హయాంలోనే మున్సిపాలిటీల అభివృద్ధి
## రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి

మన సాక్ష గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు సమగ్ర అభివృద్ధిని సాధించాయని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పేర్కొన్నారు.బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ముఖ్య నేతలతో సమావేశమై రానున్న మున్సిపల్ ఎన్నికలపై ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేయడంలో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి, వివిధ అధికారిక కార్యాలయాలను ఇబ్రహీంపట్నానికి తీసుకురావడంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కృషి మరువలేనిదని గుర్తు చేశారు. బిఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రివర్యులు కేటీఆర్ చొరవతో మున్సిపాలిటీలో రోడ్ల విస్తరణలు, మౌలిక వసతుల అభివృద్ధి గణనీయంగా జరిగిందని తెలిపారు.అలాగే ప్రజలకు నేరుగా ఉపయోగపడే సంక్షమ పథకాలు అమలు చేసి, ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం కల్పించిందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ చేసిన పనులకు కొత్త శిలాఫలకలు తప్ప చేసిందేమీలేదని మండి పడ్డారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రజలు పొందిన సంక్షమ ఫలాలను ప్రజలకు గుర్తు చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ ముఖ్య నేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్ష జనవరి 7 మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, నామినేషన్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఇందులో భాగంగా ఎన్నికల అధికారుల విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షంచాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సంసిద్ధత, వార్డు వారీ ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బంది నియామకం, లాజిస్టిక్స్, భద్రతా చర్యలు మరియు ఎన్నికల నియమావళి అమలు వంటి అంశాలపై విపులంగా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాహుల్ రాజ్ ,మున్సిపల్ కమిషనర్లు,ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం

# నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే




మెదక్ జిల్లా ప్రతినిధిమన సాక్షి గొంతుక,,జనవరి 7 ఈ సమావేశంలో నర్సాపూర్ పట్టణంలోని పారిశుధ్య సమస్యలు, త్రాగునీటి సరఫరా పరిస్థితి, అలాగే వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమగ్రంగా సమీక్షంచారు. ముఖ్యంగా ఆర్టీసీ కుంట డ్రెయిన్, కొమటికుంట, రాయరాల చెరువు అభివృద్ధి, ఎస్టీపీ ( న్యూ) నిర్మాణ పనులు, ప్రతి వార్డులో బోర్లు మరియు మోటార్ల ఏర్పాటు, 15 కోట్ల రోడ్ల అభివృద్ధి పనులు, వైకుంఠ రథం ఏర్పాటు, పిల్లల పార్క్ అభివృద్ధి, నర్సాపూర్ మినీ స్టేడియం నిర్మాణ పనులు, ప్రస్తుతం పురోగతిలో ఉన్న వాటర్ ట్యాంక్ పనులపై అధికారులతో చర్చించారు.పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మున్సిపల్ సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు. అలాగే అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శంకరంపేట్-ఏ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు




మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్ష జనవరి 7 మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు బుధవారం శంకరంపేట్–ఏ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోని వాహనాలను పరిశీలించినా అనంతరం కేసు రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. సిబ్బందికి కేటాయించిన పరికరాలు, స్టేషన్ రికార్డులు సమగ్రంగా సమీక్షంచారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, గ్రామాలలో ప్రజలకు సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ, మహిళల భద్రత, షీ టీం సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వేగంగా, నాణ్యతతో విచారణలు నిర్వహించాలని, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా కృషి చేయాలని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింక్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా, సిబ్బంది పిల్లల చదువుల విషయమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎసై ప్రవీణ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న హుండీ లెక్కింపు

మన సాక్ష గొంతుక/మల్యాల, ఎన్ శ్రీనివాస్జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట –కొండగట్టు ప్రముఖ పుణ్యక్షత్రం శ్రీ అంజనేయ స్వామి వారి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కించించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు ఉప కమిషనర్ టి. శ్రీకాంత రావు పర్యవేక్షణలో గత 84 రోజులకు సంబంధించి 13 హుండీలను తెరిచి భక్తుల కానుకలను లెక్కించారు.శ్రీ లలిత సేవా ట్రస్ట్ (రాజన్న సిరిసిల్ల జిల్లా) సభ్యుల సహకారంతో నిర్వహించిన ఈ లెక్కింపులో మొత్తం రూ. 1,79,35,866/– (ఒక కోటి డెబ్బై తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల అరవై ఆరు రూపాయలు) నగదు ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. నగదుతో పాటు భక్తులు సమర్పించిన మిశ్రమ వెండి, బంగారాన్ని సీల్ చేసి భద్రపరిచారు. వీటితో పాటు 130 నోట్ల విదేశీ కరెన్సీ కూడా లభించింది.?ఈ లెక్కింపు ప్రక్రియను దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమౌళి పర్యవేక్షంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ గుండి హరిహరనాథ్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, ఆలయ సిబ్బంది, ఏఎస్ఐ , మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, బ్యాంక్ సిబ్బంది మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.?



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన

### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి మన సాక్షి గొంతుక,,జనవరి 7 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారునర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చాకలి భూమయ్య విద్యుత్ షాక్ కు గురై నర్సాపూర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారిని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా డాక్టర్లను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు కోరారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం,జూఖఎం చైర్మెన్ రాజు యాదవ్, ప్రముఖ సంఘ సేవా అవార్డు గ్రహీత గంగాధర్,రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్, గొల్లపల్లి సర్పంచ్ క్రిష్ణ గౌడ్,శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్,రామాగౌడ్, శ్రీనివాస్, దాడిగా నరేష్,రాజు,నర్సింలు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు...

# గడ్డి మందు పై రైతులకు అవగాహన కల్పించిన డాక్టర్ మహేష్ రెడ్డి....



మన సాక్షి గొంతుక,, ఎన్, శ్రీనివాస్మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో రైతులకు ప్యారాకట్ గడ్డి మందు వాడకంపై అవగాహన కల్పించేందుకు డాక్టర్ మహేశ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు మరియు హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది.డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆరోగ్యం మరియు భూసారం కాపాడాలంటే అత్యంత ప్రమాదకరమైన గడ్డి మందుల వినియోగం తగ్గించి ప్రత్యామ్నాయ పద్ధతులు అవలంబించడం అనివార్యం అని సూచించారు. అలాగే, ప్రతి గ్రామంలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించి ప్యారాకట్ వంటి మందుల ప్రమాదాల గురించి రైతులకు సరైన సమాచారం చేరేలా చూడాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. ప్యారాకట్ గడ్డి మందు వాడకంతో రైతుల ఆరోగ్యంపై కలిగే ప్రమాదాలు, చర్మం, కళ్ళు, శ్వాసకోశంపై వచ్చే దుష్ప్రభావాలను వివరించారు. భూసారం తగ్గడం, నేల సూక్ష్మజీవుల నాశనం, నీటి కాలుష్యం వంటి పర్యావరణ సమస్యల గురించి ఉదాహరణలతో వివరించారు. ప్యారాకట్‌కు ప్రత్యామ్నాయంగా సురక్షత గడ్డి మందులు, యాంత్రిక కలుపు నియంత్రణ, సేంద్రీయ పద్ధతుల వినియోగం గురించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా డిఎస్పి రఘు చందర్ మరియు మల్యాల సిఐ రవి, ఎస్ఐ నరేష్, జగిత్యాల అగ్రికల్చర్ ఆఫీసర్ భాస్కర్, గ్రామ సర్పంచ్ దారం ఆదిరెడ్డి. ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి, వార్డు సభ్యులు ముత్యంపేట గ్రామ విడిసి అధ్యక్షులు సామ మైపాల్ రెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, మ్యాక లక్ష్మణ్, నల్ల నరసింహారెడ్డి, గ్రామంలోని యువకులు, మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మెడికల్ క్యాంపు లో ప్రజలు పాల్గొన్నారు.

# జుక్కల్ మండల ఎంపిడిఓ బి. శ్రీనివాస్ పుట్టిన రోజు



మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతిదీని జనవరి 07సన్మానం చేసిన సెక్రెటరీ పాల్గొన్నారు.జుక్కల్ మండల బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎంపిడిఓ హృదయ పూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువ సన్మానం మరియు మిఠాయిలు తినిపించిన జుక్కల్ మండల బిఆర్ఎస్ పార్టీ యువ అధ్యక్షులు జి.భాను గౌడ్, జుక్కల్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ గైక్వాడ్ విట్ఠల్,యువ నాయకులు మొగులయ్య,మెరిగే శ్రీకాంత్, మాట్కర్ కృష్ణ పటేల్,మోహన్ ఎంపీఓ రాము గారు,ఎంపిడిఓ ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

# కేటీఆర్ క్షమాపణ చెప్పాలి



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జనగామ జిల్లా కేంద్రంలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, బాలకిషన్ గౌడ్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ అహంకార మాటలతో మాట్లాడడం విడ్డూరంగా ఉందని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పుడు తాను ఎక్కడ ఉన్నాడో గుర్తు చేసుకోవాలని, తెలంగాణ ఉద్యమంలోతెలంగాణ ప్రజల మేల కోరి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రకటించిందని,ఆనాడు కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని విలీనం చేస్తానని చెప్పి మాట తప్పిన నాయకుడు మీ తండ్రి అని అన్నారు. రాహుల్ గాంధీని, సీఎం రేవంత్ రెడ్డిని దూషించడం తగదు అని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. మీ హాంకారంతోనే ప్రజలు ఎమ్మెల్యే ఎన్నికలలో ఓడ గొట్టి ఎంపీ ఎన్నికలలో గుండు సున్నా ఇచ్చారని జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కూడా ఓటమి చూసిన ఇంకా మీకు బుద్ధి రావడం లేదని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసి, అన్ని గ్రామాలలో విజయ డంక మోగిస్తామని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల రాజు ఈదులకంటి వెంకటరెడ్డి , ఆముదాల మల్లారెడ్డి, యాదగిరి రెడ్డి, కర్రె నరేష్,కూరాకుల రవి, బైరగోని కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అహంకార పూరిత మాటలు తగ్గించుకోవాలి కేటీఆర్....

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్..



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేటీఆర్ అహంకారపూరిత మాటలు తగ్గించుకోవాలని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ అన్నారు. జనగామలో కేటీఆర్ చేసిన వాక్యాలు ఖండిస్తున్నామని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి జనగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారని, ఏ రోజు ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు అందించలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తర్వాత పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని తెలియజేశారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామస్థాయి నుండి నేడు ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన నాయకుడు మా సీఎం అని అన్నారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు.వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. మీ అహంకార పొగరు మాటలకే ప్రజలు మీకు బుద్ధి చెప్పారని, బిఆర్ఎస్ పార్టీ భూ స్థాపితం కావడం ఖాయమని హెచ్చరించారు.